ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 07.11.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత-భూటాన్ దేశాల మధ్య సంబంధాలు పరస్పర గౌరవం, సాంస్కృతిక సౌభ్రాతృత్వం, గొప్ప విశ్వాసాల పైన నిర్మించబడ్డాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.
2. భారతీయ జనతా పార్టీ తెలంగాణలో రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.
3. వైద్యులు తమ వృత్తి ధర్మాన్ని నిర్వర్తించడంలో సామాజక బాధ్యతతో వ్యవహరించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.
4. సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతోంది. ఈ నెల 9వ తేదీ నుండి ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టనున్నారు.

----------------------

**బండి సంజయ్…**

భారత్–భూటాన్ దేశాల మధ్య నేడు చారిత్రక పరిణామం చోటు చేసుకుంది. అసోంలోని దరంగా వద్దనున్న భూటాన్ సరిహద్దులో 'ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్' ప్రారంభమైంది. భూటాన్ ప్రధానమంత్రి శెరింగె తోబ్గే, అసోం గవర్నర్ ఆచార్య లక్ష్మణ్ ప్రసాద్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, విదేశాంగ శాఖ

సహాయ మంత్రి పవిత్ర మార్గరీటా చేతుల మీదుగా కొద్దిసేపటి క్రితం 'ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్" ప్రారంభమైంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడారు. ఈ చెక్ పోస్ట్ ఏర్పాటు వల్ల ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు మరింతగా పెరగనున్నాయన్నారు. వ్యాపార, వాణిజ్య, సేవా కార్యకలాపాలను సులభతరం కానున్నాయని వివరించారు. భారత-భూటాన్ సంబంధాలు పరస్పర గౌరవం, సాంస్కృతిక సౌభ్రాతృత్వం, గొప్ప విశ్వాసం పైన నిర్మించబడ్డాయన్నారు. ఇరుదేశాల మధ్య స్నేహం, సహకారం, సామాజికత మన భాగస్వామ్యానికి ప్రబల సాక్ష్యమని పేర్కొన్నారు.

( డెస్క్)

-----------------------------------

**బీజేపీ - కిషన్ రెడ్డి**

తెలంగాణలో బీజేపి సభ్యత్వం 31 లక్షలకు చేరుకుందని పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ లో ఏర్పాటయిన BJP రాష్ట్ర స్థాయి సంస్థాగత ఎన్నికల కార్యశాలను ఆయన ఈ ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని మొత్తం సభ్యుల్లో 30 శాతం మంది కొత్తవారిని పార్టీ పదవులలోనూ, పదాధికారులుగానూ నియమించాలని, అందులో 33 శాతం మంది మహిళలకు స్థానం కల్పించాలని పార్టీ ఆదేశించినట్లు చెప్పారు. పార్టీ సంస్థాగత ఎన్నికల వ్యవస్థను పటిష్టం చేయాలని చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయంగా BJP మరింత బలపడాలని, ఇందుకు అవసరం అయిన సూచనలు ఇవ్వాలని పార్టీ కార్యకర్తలను కోరారు. పోలింగు కేంద్ర స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు

క్రియాశీల కమిటీలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. BJP జాతీయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, రాజ్యసభ సభ్యులు Dr K లక్ష్మణ్, పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ సునీల్ బన్సాల్, రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీ నారాయణ, పార్టీ సీనియర్ నాయకులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

**MSL**

-------------------------

**పొన్నం ప్రభాకర్**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం చౌటపల్లి లో ఈరోజు ఇండస్ట్రియల్ పార్క్ కోసం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్థల పరిశీలన జరిపారు. కార్యక్రమంలో TGIIC ఎండీ విష్ణు వర్ధన్ రెడ్డి ,సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తదితరులు పాల్గొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ఇండస్ట్రియల్ కారిడార్ కోసం స్థల పరిశీలన చేసినట్లు మంత్రి తెలిపారు. స్థల సేకరణ పూర్తి చేసి పరిశ్రమల శాఖకు త్వరగా అప్పగించాలని అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

**(పిటీసీ సిద్దిపేట)**

----------------------------

**జల్ ఉత్సవం ...**

ఆదిలాబాద్ జిల్లా నార్నూరు మండలంలో జల్ ఉత్సవ్ కార్యకలాపాలు ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన మండలాల్లో నీతి

ఆయోగ్ ఈ ఉత్సవాలను నిర్వహిస్తుంది. జల వనరుల ప్రాధాన్యత, వాటి పరిరక్షణ పట్ల ప్రజలలో అవగాహన పెంచి మెరుగైన్ జల నిర్వహణ కు ప్రజలను ప్రోత్సహించటమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యం జిల్లా గ్రామీణ త్రాగు నీటి సరఫరా ఇంజినీర్ ఇన్ చీఫ్ BS రెడ్డి తెలిపారు.

**( పిటిసీ నిర్మల్ )**

------------------------

**కరీంనగర్ - వైద్య వృత్తి**

వైద్యులు తమ వృత్తి ధర్మాన్ని నిర్వర్తించడంలో సామాజకి బాధ్యతను గుర్తెరగాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, పేద రోగులకు మెరుగైన వైద్యం అందించడంల వైద్యులు మానవాతాధృకృథంలో వ్యవహరించాలని అన్నారు. కరీంనగర్ లో జరిగిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. వైద్యులకు ప్రభుత్వం పూర్తి స్థాయి భద్రత కల్పిస్తుందని మంత్రి తెలిపారు. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనతో పాటుగా పారిశ్రామిక ప్రగతితో ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ప్రభత్వం కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. గ్రామీణ పేద రోగులకు వైద్యులు మెరుగైన వైద్యం అందించాలని, అందుకు అనుగుణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని సదుపాయాలకు కల్పించడం జరుగుతుందన్నారు.

( పిటీసీ కరీంనగర్)

--------------------------------

**నల్లగొండ- కలెక్టర్ విజిట్ ...**

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజు నమోదు చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. జిల్లాలోని చండూరు, మునుగోడు మండలాల్లోని దాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు ధాన్యాన్ని తేమ, నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. పలువురు పత్తి రైతులు మాట్లాడుతూ. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ఉత్పన్నమవుతున్న సమస్యలను రైతులు కలెక్టర్ కు వివరించారు. ధాన్యం, పత్తి కొనుగోలులో రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

(పిటీసీ)

------------------------------

**ఇంటింటి కుటుంబ సర్వే...**

రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ కొనసాగుతుంది. మొదటి దశలో భాగంగా ఈ నెల 8వ తేదీ వరకు ప్రతి ఎన్యూమరేషన్ బ్లాక్‌లో ఉన్న ప్రతి ఇంట్లో ఉన్న కుటుంబాలను నమోదు చేసి, వారి ఇంటి నంబరు, కుటుంబ యజమాని పేరుతో కూడిన జాబితాను తయారు చేయనున్నారు. ఈ జాబితా పూర్తయిన ఇళ్లకు స్టిక్కర్లు వేయనున్నారు. ఆ తర్వాత రెండోదశలో ఈ నెల 9 నుంచి సమగ్ర

ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టనున్నారు. ఈ సర్వేలో లభించిన సమాచారాన్ని మండల, జిల్లా స్థాయిలో కంప్యూటరీకరిస్తారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో డ్యాష్‌బోర్డు ఏర్పాటు చేసి సర్వే వాస్తవ పురోగతిని నిరంతరం పర్యవేక్షించనున్నారు.

( డెస్క్)

------------------------

**నాగార్జున సాగర్ జల విద్యుత్ ఉత్పత్తి**

నాగార్జున సాగర్ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం లో ఈ ఏడాది లక్ష్యాన్ని మించి విద్యుత్ ఉత్పత్తి చేసినట్లు జెన్కో సీఈ మంగేష్కుమార్ తెలి పారు. ఈ సందర్భంగా ఎడమ కాల్వ విద్యుత్ కేంద్రం సిబ్బంది సంబరాలు చేసుకున్నారు. ఈ ఏడాది సాగర్ ప్రధాన విద్యుత్ కేంద్రంలో 1,400 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి లక్ష్యం కాగా.. ఇది అక్టోబరు 22న పూర్తయిందని, నిన్నటి వరకు 1,645.5 మి. యూ. విద్యుదుత్పత్తి చేశామని సీఈ మంగేష్కుమార్ వివరించారు. ఎడమ కాల్వ విద్యుదుత్పత్తి కేంద్రం లక్ష్యం 69 మి.యూ. కాగా.. అక్టోబరు 31 నాటికి 73. 32 మి.యూ. విద్యుత్ ఉత్పత్తి చేసినట్లు పేర్కొన్నారు.

**( పిటీసీ నల్లగొండ)**

----------------------------

**పెద్దపల్లి - కాల్ సెంటర్**

ధాన్యం కొనుగోలు సమస్యల పరిష్కారం కొరకు కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలులో

ఎటువంటి సమస్యలు ఉన్న 7995050781 నెంబర్ కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేస్తే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు గన్ని సంచులు, లారీల వంటి సమస్యలు ఏపైనా ఉంటే వెంటనే ఫోన్ నెంబర్ కు 7995050780 సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

**( పిటీసీ పెద్దపల్లి)**

---------------------------------

**సిరిసిల్ల - చేనేత**

తన చేనేత కళతో ఎన్నో అద్భుతాలు సృష్టించిన సిరిసిల్ల నేతన్న మరో రికార్డు సృష్టించారు. రేపు నవంబర్ 8 రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన, చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ పట్టు వస్త్రంపై తెలంగాణ ముఖచిత్రంతో రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని తయారు చేశారు. రేవంత్ రెడ్డి పై ఉన్న అభిమానంతో దాదాపు 5 రోజులు శ్రమించి దీనిని తయారు చేసినట్టు తెలిపారు.

**( పిటీసీ సిరిసిల్ల)**

--------------------------------

**ముఖ్యమంత్రి యాదాద్రి పర్యటన**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపటి యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటన ఖరారైంది. ఈ మేరకు భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పర్యటన వివరాలను మీడియాకు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా రేపు ఉదయం 8:45 గంటలకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేస్తారన్నారు. అనంతరం YTDA అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని వెల్లడించారు. మధ్యాహ్నం వంటిగంట సమయంలో వలిగొండ మండలం సంగెం గ్రామం చేరుకొని, మూసి పరివాహక ప్రాంత రైతులతో కలిసి పాదయాత్రగా బయలుదేరి భీమలింగం, ధర్మారెడ్డి కాల్వల్ని సందర్శిస్తారు. అనంతరం మూసి పరివాహ ప్రాంతా రైతులతో సమావేశం అవుతారు. రైతులతో సమావేశం అనంతరం తిరిగి హైదరాబాద్ బయలుదేరుతారని చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

**( పిటీసీ భువనగిరి)**

--------------------------------

**సిరిసిల్ల**

ఆయోధ్య రామమందిరంలో శాశ్వత ప్రతిష్ఠ గావించే స్వర్ణ తాపడం చేసిన 108 కిలోల శ్రీ రామ మహా యంత్రం రథయాత్ర రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయానికి చేరుకుంది.

**( పిటిసీ)**

---------------------------------